


Telugu Cinema Daily e-Paper

Regd.by Govt. of India
No. UDYAM-TS-32-0009607

# విజయ చిత్ర


మా సినిమా ముచ్చట్లు



ఎడిటర్ : గుర్రపు విజయ్ కుమార్, సెల్: 966606 1789, 8074234040 / సోమవారం 19 అక్టోబర్ 2026


# ‘స్పిరిట్’

## 2027 అక్టోబర్ 29న దీపావళి కానుకగా రిలీజ్



రెబల్ స్టార్ ప్రభాస్, బ్లాక్‌బస్టర్ ఫిల్మ్‌మేకర్ సందీప్ రెడ్డి వంగా కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న భారీ చిత్రం ‘స్పిరిట్’ థియేట్రికల్ రిలీజ్ డేట్‌ను లాక్ చేసుకుంది. భారీ అంచనాలున్న ఈ యాక్షన్ డ్రామా 2027 అక్టోబర్ 29న దీపావళి పండుగ సందర్భంగా ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానుంది. దీంతో వచ్చే ఏడాది బిగ్గెస్ట్ రిలీజ్‌లలో ఒకటిగా ఈ సినిమా నిలవనుంది.

మేకర్స్ తాజాగా విడుదల చేసిన కొత్త రిలీజ్ పోస్టర్ ద్వారా విడుదల తేదీని ప్రకటించారు. ఈ పోస్టర్‌లో ప్రభాస్ ఇంటెన్స్, స్టైలిష్, మిస్టీరియస్ అవతార్‌లో కనిపిస్తున్నారు. బ్లాక్ క్యాప్, డార్క్ సన్‌గ్లాసెస్, గడ్డంతో క్లోజప్ ప్రొఫైల్ షాట్‌లో ఆయన లుక్ ఆకట్టుకుంటోంది. డ్రామాటిక్ లైటింగ్‌తో ప్రభాస్ రఫ్ లుక్‌ను మరింత హైలైట్ చేశారు.




# ‘కనకదుర్గ’

## నుంచి తొలి పాట విడుదల

నవరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని బిర్లా స్టూడియోస్, టెంపుల్ టౌన్ పిక్చర్స్ సంయుక్తంగా నిర్మిస్తున్న భక్తిరస చిత్రం ‘కనకదుర్గ’ నుంచి తొలి పాట ‘అమ్మ కనకదుర్గ’ను విజయవాడలో విడుదల చేశారు. ప్రముఖ సంగీత దర్శకుడు తమన్ స్వరపరిచిన ఈ పాటను జీ మ్యూజిక్ కంపెనీ ప్రేక్షకుల ముందుకు తీసుకొచ్చింది. తమన్ ఎస్ సంగీతం అందించిన ఈ పాటకు సిరాశ్రీ సాహిత్యం అందించారు. కనకదుర్గమ్మ దివ్య అనుగ్రహం, శక్తి, ఆధ్యాత్మిక విశిష్టతను చాటిచెప్పేలా ఈ పాటను రూపొందించారు. భక్తి ప్రధానంగా తెరకెక్కుతోన్న ఈ చిత్రంలోని అంతర్లీన భావాన్ని ఈ పాట ఆవిష్కరిస్తోంది.

విజయవాడలో ఈ పాటను విడుదల చేయడం వెనుక ప్రత్యేకమైన కారణం ఉంది. శ్రీ కనకదుర్గమ్మవారి ప్రసిద్ధ ఆలయం ఉన్న ఈ నగరానికి అమ్మవారితో విడదీయలేని ఆధ్యాత్మిక అనుబంధం ఉంది.

# చంద్రహాస్ కోట్ల హీరోగా పూజా కార్యక్రమాలతో ఘనంగా ప్రారంభం



చంద్రహాస్ కోట్ల హీరోగా కె. రాఘవేంద్రరెడ్డి సమర్పణలో కుర్ర ప్రొడక్షన్స్ బ్యానర్ మీద దినేష్ కుర్ర నిర్మిస్తున్న నూతన చిత్రం పూజా కార్యక్రమాలతో ఘనంగా ప్రారంభమైంది. కుర్ర ప్రొడక్షన్స్ బ్యానర్‌లో ప్రొడక్షన్ నెంబర్.3 గా రాబోతోన్న ఈ సినిమాకి చెందు ముద్దు దర్శకత్వం వహిస్తున్నారు.

ఫిల్మ్ నగర్‌లోని సాయి బాబా గుడిలో సినిమాని ఘనంగా ప్రారంభించారు. ఈ పూజా కార్యక్రమాల్లో ముహూర్తపు సన్నివేశానికి తెలంగాణ రెరా మాజీ ఛైర్మన్ డా. ఎన్. సత్యనారాయణ క్లాప్ కొట్టగా.. గంగరాజు కాకర్ల, రంగారావు వేములపల్లి, సిరాజ్ ఎస్ఎం, మధుసూదన్ స్క్రిప్ట్ అందజేయగా, దీపా ఆర్ట్స్ అధినేత శ్రీనివాస్ గౌడ కెమెరా స్విచ్ ఆన్ చేశారు.

టైటిల్ ఇంకా ఖరారు చేయని ఈ మూవీకి శివా రెడ్డి ఎస్వి కెమెరామెన్‌గా, డి. వెంకట ప్రభు ఎడిటర్‌గా పని చేయనున్నారు.

# ‘SYG’ (సంబరాల ఏటి గట్టు) షూటింగ్ పూర్తి

మెగా సుప్రీమ్ హీరో సాయి దుర్గ తేజ్ మోస్ట్ అవైటెడ్ మూవీ ‘సంబరాల ఏటి గట్టు’ (ఎస్‌వైజీ) షూటింగ్ విజయవంతంగా పూర్తయింది. దర్శకుడు రోహిత్ కేపీ తెరకెక్కిస్తున్న ఈ చిత్రం, థియేటర్లలోకి వచ్చేందుకు సిద్ధమవుతున్న క్రమంలో కీలక మైలురాయిని చేరుకుంది. బ్లాక్‌బస్టర్ ‘హనుమాన్’ చిత్రాన్ని నిర్మించిన ప్రైమ్‌షో ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై కె. నిరంజన్ రెడ్డి, చైతన్య రెడ్డి ఈ ప్రతిష్టాత్మక చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ప్రైమ్‌షో ఎంటర్‌టైన్‌మెంట్ సంస్థలో ఇప్పటివరకు తెరకెక్కుతున్న అత్యంత ప్రతిష్టాత్మకమైన ప్రాజెక్ట్ ఇది.

ఈ సుదీర్ఘమైన, కష్టతరమైన ప్రయాణం ముగిసిన సందర్భంగా మేకర్స్ ఓ బిహైండ్ ద సీన్స్ వీడియోను విడుదల చేశారు. సినిమా కోసం రూపొందించిన భారీ సెట్స్, రా అగ్రెషన్‌తో కూడిన యాక్షన్ సన్నివేశాలు, టీమ్ మధ్య ఉన్న ఎమోషనల్ బాండింగ్‌ను ఈ వీడియోలో చూపించారు.




Telugu Cinema Daily e-Paper

Regd.by Govt. of India
No. UDYAM-TS-32-0009607




# విజయ చిత్ర

మా సినిమా ముచ్చట్లు



ఎడిటర్ : గుర్రపు విజయ్ కుమార్, సెల్: 966606 1789, 8074234040 / సోమవారం 19 అక్టోబర్ 2026






Telugu Cinema Daily e-Paper

Regd.by Govt. of India
No. UDYAM-TS-32-0009607

# విజయ చిత్ర

మా సినిమా ముచ్చట్లు



ఎడిటర్ : గుర్రపు విజయ్ కుమార్, సెల్: 966606 1789, 8074234040 / సోమవారం 19 అక్టోబర్ 2026